క్లుప్తంగా

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

తుంగతుర్తి: యాసంగి వరి కోతలు ప్రారంభం అవుతుండటంతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. బుధవారం ఆయన తుంగతుర్తిలో విలేకరులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు తక్కువ ధరకు బహిరంగ మార్కెట్లలో అమ్ముకుంటున్నారన్నారు. గత వానాకాలం సీజన్‌లో సేకరించిన సన్న ధాన్యానికి ఇంతవరకూ బోనస్‌ ఇవ్వలేదని ఆరోపించారు. సమావేశంలో బీఆర్‌ఎస్‌ నాయకులు గుండగాని రాములుగౌడ్‌, తునికి సాయిలు, రమేష్‌, నాగమల్లు, వెంకటేష్‌, సాయికిరణ్‌, వెంకన్న వెంకటేష్‌, అఖిల్‌ తదితరులు పాల్గొన్నారు.

అవకతవకలకు తావులేకుండా ఉపాధి పనులు



గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

పెన్‌పహాడ్‌: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పనులు చేపడుతున్నట్లు ఎంపీడీఓ వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం పెన్‌పహాడ్‌ మండల కేంద్రంలో 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధి పనులపై నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదన్నారు. సభలో ఏపీఓ రవి, డీఆర్పీ లక్ష్మి, ఏకస్వామి, పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, శివనాయక్‌ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

సూర్యాపేట: మండల పరిధిలోని ఎల్కారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్‌ నాయకుడు ఆవుదొడ్డి సందీప్‌ ఇటీవల మృతి చెందాడు. బుధవారం బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పరామర్శించి సందీప్‌ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ జీడి భిక్షం, నెమ్మాది భిక్షం, గుర్రం సత్యనారాయణరెడ్డి, జూలకంటి జీవన్‌రెడ్డి, చింతలపాటి మధు, బొడ్డు కిరణ్‌, ఆవుదొడ్డి మహేష్‌, శ్రీరాములు, లక్ష్మణ్‌, దయాకర్‌ తదితరులున్నారు.

మాజీ సర్పంచ్‌కు పరామర్శ

నూతనకల్‌: మండల పరిధిలోని తాళ్లసింగారం మాజీ సర్పంచ్‌ చూడి లింగారెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నాడు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌ బుధవారం ఆయనను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్‌, మాజీ జెడ్పీటీసీ నర్సింగ్‌ నాయక్‌, గాజుల తిర్మల్‌రావు, సురేందర్‌ నాయక్‌, బత్తుల సాయిలుగౌడ్‌, బిక్కి బుచ్చయ్య, బత్తుల విద్యాసాగర్‌, బత్తుల విజయ్‌, వీరు యాదవ్‌, మహేశ్వరం మల్లికార్జున్‌ తదితరులున్నారు.

పనుల పరిశీలన

మద్దిరాల: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం మద్దిరాల మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో ఆయన పర్యటించారు. అదేవిధంగా రెడ్డిగూడెం గ్రామంలో వననర్సరీ పరిశీలించి ఎండలకు మొక్కలు వాడిపోకుండా నీరు అందించాలని సూచించారు.

మీసేవా కేంద్రం తనిఖీ

పెన్‌పహాడ్‌: మండల కేంద్రంలోని మీసేవా కేంద్రాన్ని బుధవారం తహసీల్దార్‌ లాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీసేవా కేంద్రాల్లో ప్రభుత్వం నిర్ణయించిన ధరలు మాత్రమే తీసుకోవాలని సూచించారు. నిర్వాహకులు అధిక ధరలు వసూలు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఉపాధి హామీ పనులపై నేడు సామాజిక తనిఖీ

పెన్‌పహాడ్‌: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పెన్‌పహాడ్‌ మండలంలో 2023–2024 వరకు జరిగిన పనులపై గురువారం మండల పరిషత్‌ కార్యాలయంలో సామాజిక తనిఖీ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వెంకటేశ్వరరావు బుధవారం తెలిపారు. తుది నివేదిక సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజావేదికకు పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, క్షేత్ర సహాయకులు ఉపాధి హామీ సిబ్బంది సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలి

అర్వపల్లి: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఎంపీడీఓ గోపి అన్నారు. మొదటి విడతలో పైలెట్‌ ప్రాజెక్టుగా ఎంపికైన ఉయ్యాలవాడకు 110 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా బుధవారం వాటికి ముగ్గు పోసే పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఫొటోలను తీసుకొని ఆన్‌లైన్‌లో నమోదుచేశారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి విడతల వారీగా బిల్లులు రానున్నాయని తెలిపారు. కార్యక్రమలో పంచాయతీ కార్యదర్శి లింగయ్య పాల్గొన్నారు.

నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

- బోర్డులకే పరిమితమైన ప్రాంగణాలు
- గ్రామాలకు దూరంగా ఉండడంతో అటువైపు వెళ్లని యువత
- మూలనపడ్డ క్రీడాసామగ్రి

అర్వపల్లి: గ్రామీణ ప్రాంత యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసింది. జాతీయ ఉపాధిహామీ నిధుల కింద లక్షల రూపాయలు వెచ్చించి ఈ ప్రాంగణాలు నిర్మించారు. అయితే ఇవి నిర్మించారే తప్ప ఇప్పటివరకు వినియోగంలోకి రాలేదు.

పిచ్చిమొక్కలు పెరిగి అధ్వానంగా మారి..

స్థలాలు లభించని చోట్ల గ్రామాలకు దూరంగా ప్రభుత్వ స్థలాలు, మరికొన్ని చోట్ల పాఠశాలల ఎదుట క్రీడా ప్రాంగణాల పేరుతో బోర్డులు బిగించారు. దూరంగా ఉండటంతో అటువైపు ఎవరూ వెళ్లడం లేదు. ఇక పాఠశాలల్లో ఏర్పాటు చేసిన బోర్డులు కేవలం అలంకార ప్రాయంగా మారాయి. జాజిరెడ్డిగూడెం మండల వ్యాప్తంగా 17 గ్రామపంచాయతీల్లో వీటిని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అవి పిచ్చిమొక్కలు పెరిగి అధ్వానంగా మారాయి.



ఉయ్యాలవాడలో నిరుపయోగంగా ఉన్న క్రీడా ప్రాంగణం

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఖోఖో, వాలీబాల్‌ క్రీడలకు సంబంధించి పోల్స్‌ ఏర్పాటు చేయాలి. వ్యాయామం చేసేందుకు పరికరాలు బిగించాలి. కానీ ఇవేమీ కనిపించడం లేదు. తూతూ మంత్రంగా మైదానాల్లో మట్టిపోసి వదిలేశారు. అప్పట్లో గ్రామపంచాయతీలకు క్రీడా పరికరాలను సైతం అందజేశారు. కానీ సౌకర్యాలు లేక వాటిని మూలన పడేశారు. కాగా.. కాంగ్రెస్‌ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామీణ యువతకు సీఎం కప్‌ పేరిట పోటీలు నిర్వహించింది. అప్పుడైనా వీటిని వినియోగంలోకి తెస్తే ఎంతో ఉపయోగకరంగా ఉండేదని క్రీడాకారులు పేర్కొంటున్నారు.

ఇంతవరకు బిల్లు రాలేదు



కోమటిపల్లి గ్రామంలో రెండేళ్ల కిందట నేను సర్పంచ్‌గా ఉన్నప్పుడు సుమారు రూ. 3లక్షలు వెచ్చించి క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయించా. కానీ ఇంత వరకు బిల్లు రాలేదు. కేవలం రూ.76వేలు మాత్రమే బిల్లు చేశామని అధికారులు చెబుతున్నారు.

– జాల నర్సయ్య, మాజీ సర్పంచ్‌, కోమటిపల్లి

అర్వపల్లిలో క్రీడాప్రాంగణం ఏర్పాటు చేయాలి



రెండు హైవేలకు కూడలైన అర్వపల్లిలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలి. గతంలో స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో క్రీడా ప్రాంగణం బోర్డు ఏర్పాటు చేశారు. ఇది పాఠశాలలో ఉన్నందున సంత ఆవరణలో కొత్తగా క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం ప్రాంగణం లేక దేవాలయం ఎదుట యువకులు క్రీడలు ఆడుతున్నారు.

– ఈద కోటిప్రసాద్‌, క్రీడాకారుడు

భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

భానుపురి (సూర్యాపేట): సూర్యాపేట ఆర్టీసీ డిపో ఆవరణలో ఆర్టీసీ రిటైర్డ్‌ ఉద్యోగుల కోసం చేపట్టిన భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని టీఎస్‌ ఆర్టీసీ రిటైర్డ్‌ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శులు సుంకరి శ్రీనివాస్‌, ఈదుల శంకరయ్య కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో ఆవరణలో చేపట్టిన సంఘం భవన నిర్మాణ పనులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. భవన నిర్మాణానికి దాదాపు రూ.30 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. పనులు త్వరగా పూర్తి చేసి రిటైర్డ్‌ ఉద్యోగులకు అందించాలని సూచించారు. ఆయన వెంట సూర్యాపేట డిపో అధ్యక్షుడు ఎండీ గౌస్‌ ఖాన్‌, నాయకులు బెల్లి నరసయ్య, చలిగంటి పిచ్చయ్య, బెజవాడ సీతారాములు, ఎస్సీ సైదులు, దశరథ, ఎండీ పాషా, భిక్షం రెడ్డి, వీరన్న, ఏఎస్వీ రాజు, ఎండీ ఖదీర్‌ పాల్గొన్నారు.



జగదీష్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

కోలాట బృందానికి ఆర్థికసాయం

అర్వపల్లి: ప్రాచీన కళలను కాపాడేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్‌ పార్టీ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి అన్నారు. జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో దేవుని బజార్‌ మహిళా కోలాట బృందానికి చీరల కోసం బుధవారం రూ. 15వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, ఏఎంసీ డైరెక్టర్‌ తాటిపాముల జలేందర్‌, నర్సింగ వెంకటేశ్వర్లుగౌడ్‌, విక్రమ్‌, జలేందర్‌, నిరంజన్‌, కుమార్‌, శ్రీకాంత్‌ పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న మధుకర్‌రెడ్డి

సూర్యాపేట జిల్లాకు ధర్మభిక్షం పేరుపెట్టాలి

- మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యాపేట అర్బన్‌ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు, త్యాగానికి మారుపేరైన దివంగత ధర్మభిక్షం పేరును సూర్యాపేట జిల్లాకు పెట్టాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి డిమాండ్‌ చేశారు. ధర్మభిక్షం వర్ధంతి సందర్భంగా బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్‌ కళాశాల వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్‌ ఇండియా ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. రెండు పర్యాయాలు పార్లమెంట్‌ సభ్యుడిగా, మూడు సార్లు సూర్యాపేట ఎమ్మెల్యేగా గెలిచి తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన ఆదర్శప్రాయుడని కొనియాడారు. గీత పనివారల సంఘాన్ని ఏర్పాటు చేసి కల్లుగీత కార్మికుల హక్కుల సాధనకు ఎనలేని కృషి చేశారన్నారు. చివరి క్షణం వరకు ప్రజల మనిషిగా వారి హృదయాల్లో చెరగని ముద్ర వేశారన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్‌ మాట్లాడుతూ ధర్మభిక్షం పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకురాలు అనంతుల మల్లేశ్వరి, బొమ్మగాని నాగభూషణం, సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, దొరపెల్లి శంకర్‌, బొమ్మగాని శ్రీనివాస్‌, చామల అశోక్‌ కుమార్‌, దంతాల రాంబాబు, ఖమ్మం పాటి అంతయ్య, గుగులోతు రాజారాం, డేవిడ్‌ కుమార్‌, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్‌ నిమ్మల శ్రీనివాస్‌ గౌడ్‌, మున్సిపల్‌ మాజీ వైస్‌ చైర్మన్‌ పుట్టా కిషోర్‌ పాల్గొన్నారు.

డ్రైవర్లకు అండగా కాంగ్రెస్‌ ప్రభుత్వం

- సూర్యాపేట మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ కొప్పుల వేణారెడ్డి

భానుపురి: లైట్‌ మోటార్‌ వెహికిల్‌ డ్రైవర్లు క్రమశిక్షణతో వాహనాలు నడిపి ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చాలని సూర్యాపేట మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఇటీవల ఆయన మార్కెట్‌ కమిటీ చైర్మన్‌గా ఎన్నిక కావడం పట్ల బుధవారం సూర్యాపేట పట్టణంలో లైట్‌ మోటార్‌ వెహికిల్‌ డ్రైవర్స్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వైట్‌ హౌస్‌ నుంచి కుడకుడరోడ్డు మీదుగా కొత్తబస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మోటార్‌ వెహికిల్‌ ఓనర్లు ఎన్నో కష్టాలు పడి వాహనాలు కొనుగోలు చేసి నడిపిస్తున్నారని, వారికి కాంగ్రెస్‌ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. క్యాబ్‌ డ్రైవర్లు ఐఎన్‌టీయూసీ సభ్యత్వం తీసుకోవాలని, ఆటో డ్రైవర్లు కూడా సభ్యత్వం తీసుకునే విధంగా పనిచేయాలన్నారు. కొత్త బస్టాండ్‌ వద్ద ఆటో స్టాండ్‌ను ఏర్పాటు చేయడానికి డిపో మేనేజర్‌తో మాట్లాడినట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్‌ కక్కిరేణి శ్రీనివాస్‌, కాంగ్రెస్‌ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్‌ అలీ, జిల్లా యువజన కాంగ్రెస్‌ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్‌, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు జావేద్‌ బేగ్‌, మాజీ కౌన్సిలర్లు వేములకొండ పద్మ, గుణగంటి వంశి, తంగెళ్ల కరుణాకర్‌ రెడ్డి, రావుల రాంబాబు, మార్కెట్‌ డైరెక్టర్‌ పచ్చిపాల వెంకన్న, ఆలేటి మాణిక్యం, పందిరి మల్లేష్‌, డ్రైవర్స్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు పెరుమాళ్ల ప్రవీణ్‌, మాజీ అధ్యక్షుడు షేక్‌ సిద్దిక్‌, కోశాధికారి షారుక్‌, జిల్లా ఐఎన్‌ టీయూసీ అధ్యక్షులు కాసాని పాపన్న, కప్పల ఉపేందర్‌, మొండికత్తి వెంకన్న, ఫణి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మార్కెట్‌ చైర్మన్‌ వేణారెడ్డి

భగత్‌సింగ్‌, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లకు నివాళి

అర్వపల్లి: విప్లవవీరులు భగత్‌సింగ్‌, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతి వారోత్సవాలను బుధవారం జాజిరెడ్డిగూడెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కొవ్వత్తులతో నివాళులర్పించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్‌, సీపీఐ(ఎంఎల్‌) న్యూడెమోక్రసీ సబ్‌డివిజన్‌ నాయకుడు పోలెబోయిన లింగయ్య, వడకాల బయ్యన్న, పోలెబోయిన మధుకర్‌, సురేష్‌, విజయ్‌, అవిలమ్మ, సునిత, లక్ష్మమ్మ, మంగమ్మ పాల్గొన్నారు.

సూర్యాపేట అర్బన్‌: భగత్‌ సింగ్‌ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని వాణిజ్య భవన్‌ సెంటర్‌లో బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఎం సీనియర్‌ నాయకుడు బొమ్మిడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. బ్రిటిష్‌ వారి నుంచి దేశాన్ని కాపాడేందుకు ఉరి కొయ్యలను ముద్దాడిన మహనీయుడు భగత్‌సింగ్‌ అని అన్నారు.



జాజిరెడ్డిగూడెంలో నివాళులర్పిస్తున్న నాయకులు

సైబర్‌ మోసాల బారిన పడొద్దు

తిరుమలగిరి (తుంగతుర్తి): అనంతారం మోడల్‌ స్కూల్‌లో పోలీస్‌ కళాబృందం ఆధ్వర్యంలో సైబర్‌ నేరాలు, ఆన్‌లైన్‌ బెట్టింగ్‌, గంజాయి, డ్రగ్స్‌పై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్‌ఐ నికోలస్‌ మాట్లాడుతూ.. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సైబర్‌ మోసాలకు గురి కావొద్దని, బ్యాంకు ఖాతా, ఏటీఎం కార్డు వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపొద్దని సూచించారు. కార్యక్రమంలో మోడల్‌ స్కూల్‌ ప్రిన్సిపాల్‌ సంజీవ్‌కుమార్‌, హెడ్‌ కానిస్టేబుల్‌ వెంకన్న గౌడ్‌, కానిస్టేబుల్‌ హరిబాబు, సైదులు, పోలీస్‌ కళా బృందం ఇన్‌చార్జ్‌ ఎల్లయ్య, గోపయ్య, ఈశ్వరాచారి, కృష్ణ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఎస్‌ఐ నికోలస్‌

ఈనెల 31 వరకు రాయితీకి అవకాశం

సూర్యాపేట అర్బన్‌ : రాష్ట్ర ప్రభుత్వం ఇంటి పన్ను బకాయిపై గల వడ్డీ చెల్లింపుపై 90శాతం రాయితీ కల్పించిందని, పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట మున్సిపల్‌ కమిషనర్‌ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ అవకాశం ఈ నెల 31వరకు మాత్రమే ఉంటుందని తెలిపారు.

తిరుమలగిరి (తుంగతుర్తి): ప్రభుత్వం మున్సిపాలిటీ పరిధిలో ఆస్తిపన్ను వడ్డీపై 90 శాతం రాయితీ కల్పించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్‌ కమిషనర్‌ యాదగిరి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ అవకాశం ఈ నెల 31వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు.

రాజీవ్‌ యువ వికాసంను సద్వినియోగం చేసుకోవాలి

తాళ్లగడ్డ (సూర్యాపేట): కాంగ్రెస్‌ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రాజీవ్‌ యువ వికాసం పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ ఎస్సీ సెల్‌ రాష్ట్ర కన్వీనర్‌ పాలడుగు పరశురాం మాదిగ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదిగ, మాదిగ ఉప కులాల అభివృద్ధికి సీఎం రేవంత్‌ రెడ్డి పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నారన్నారు. ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాజీవ్‌ యువ వికాస్‌ పథకాలలో భాగంగా అందజేసే రుణసదుపాయాన్ని అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఏప్రిల్‌ 5వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సమావేశంలో ఉపేందర్‌, ప్రవీణ్‌, విజయ్‌, సాయి పాల్గొన్నారు.

రాజీవ్‌ యువ వికాసంపై అవగాహన

అర్వపల్లి: రాజీవ్‌ యువ వికాసం పథకాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని యూత్‌ కాంగ్రెస్‌ నియోజకవర్గ కార్యదర్శి కేసాని రాహుల్‌ కోరారు. బుధవారం అర్వపల్లిలో నిరుద్యోగులకు ఈ పథకంపై అవగాహన కల్పించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కోసం ఈ పథకం ద్వారా రుణాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల యూత్‌ కాంగ్రెస్‌ నాయకులు పాల్గొన్నారు.

పారదర్శకత పాటించాలి

నాగారం: రాజీవ్‌ యువ వికాసం పథకం అమలులో పారదర్శకత పాటించాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమ కారుడు పేరాల గోపి అన్నారు. బుధవారం నాగారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ పథకంలో 21 ఏళ్ల నుంచి 55 ఏళ్లు ఉన్న వాళ్లు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం గైడ్‌లైన్స్‌ విడుదల చేసిందన్నారు. 50ఏళ్లు దాటిన వారు నిరుద్యోగులు ఎలా అవుతారని ప్రశ్నించారు. ఈ పథకం నిరుద్యోగుల కోసం కాదని, ఎలాంటి విద్యార్హతలు లేని వాళ్లకు కూడా వర్తిస్తుందని, పేరు మాత్రం నిరుద్యోగులదని అన్నారు. ఈ పథకంలో పార్టీలకతీతంగా అర్హులైన వారికి లబ్ధిచేకూరేలా చూడాలని కోరారు.

ఫీల్డ్‌ అసిస్టెంట్‌ కుటుంబానికి ఆర్థిక చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

నాగారం: మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన ఫీల్డ్‌ అసిస్టెంట్‌ మర్రిపల్లి శ్రీనివాస్‌ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా బుధవారం సీపీఐ (ఎంఎల్‌) న్యూడెమోక్రసీ గ్రామశాఖ ఆధ్వర్యంలో మృతుడి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.32,500 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్‌) న్యూడెమోక్రసీ నాయకులు సంపెట కాశయ్య, యానాల సుధాకర్‌రెడ్డి, సంపెట కృష్ణమూర్తి, బయ్యం లింగయ్య, ధనుంజయ్‌, బయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నాగారం: నాగారం మండల కేంద్రానికి చెందిన దున్నపోతుల వెంకన్న ఇటీవల మృతి చెందాడు. స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్‌ ఆదేశానుసారం కాంగ్రెస్‌ పార్టీ జిల్లా నాయకులు, హైకోర్టు అడ్వకేట్‌ కడియం పరమేశ్వర్‌ బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. వెంకన్న చిత్రపటానికి నివాళులర్పించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన చిప్పలపల్లి మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఆయనను పరామర్శించి, రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. వారిలో చిప్పలపల్లి నర్సయ్య, గద్దల సైదులు, గద్దల ఉప్పలయ్య, జానయ్య, చిప్పలపల్లి పవన్‌, ఆకారపు చందు, చిప్పలపల్లి వెంకన్న, కడియం శ్యామ్‌ తదితరులున్నారు.

నూతనకల్‌: మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో ఇటీవల తండు సూరయ్య మృతి చెందాడు. బుధవారం ఆయన దశదిన కర్మకు హాజరైన కాంగ్రెస్‌ పార్టీ మండల నాయకులు కుటుంబసభ్యులను పరామర్శించి, రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, సంజీవరెడ్డి, పల్స లింగయ్య, తాడూరి లింగయ్య, కృష్ణప్రశాంత్‌ పాల్గొన్నారు.

నష్టపరిహారం అందించాలి

నూతనకల్‌: ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో బుధవారం నూతనకల్‌ మండల కేంద్రంలోని తహసీల్దార్‌ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య మాట్లాడుతూ.. శ్రీరాంసాగర్‌ రెండో దశ ద్వారా కాల్వలకు సంమృద్ధిగా నీటిని విడుదల చేయకపోవడంతో సాగుచేసిన పంటలు ఎండిపోయాయన్నారు. కాల్వల ద్వారా చెరువులు, కుంటలను నింపి వేసవి కాలంలో తాగునీటి సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్‌ నాయకులు గడ్డం పాపయ్య, కూసు నాగరాజు, బద్దం శంభారెడ్డి, ఉప్పునూతల శ్రీను, అంజయ్య, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలి

నాగారం: ఎస్సారెస్పీ నీటి విడుదలను కొనసాగిస్తూ, ఎండిపోయిన పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ నాగారం మండల కేంద్రంలోని తహసీల్దార్‌ కార్యాలయంలో బుధవారం ఏఐకేఎంఎస్‌ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్‌ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్‌ మాట్లాడుతూ.. రైతు ప్రభుత్వమని చెబుతున్న సీఎం రేవంత్‌రెడ్డి తక్షణమే రైతుల సమస్యలను పరిష్కరించి, ఎస్సారెస్పీ నీటి ద్వారా చివరి అయకట్టు వరకు నీటిని విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్‌, ఏఐకేఎంఎస్‌ జిల్లా నాయకులు జాజుల సామేలు, బయ్యం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్‌ వరకు విడుదల చేయాలి

ఆత్మకూర్‌ (ఎస్‌)(సూర్యాపేట): ఎస్సారెస్పీ నీటిని ఏప్రిల్‌ వరకు విడుదల చేయాలని ఏఐకేఎంఎస్‌ డివిజన్‌ కార్యదర్శి అలుగుబెల్లి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూర్‌ తహసీల్దార్‌ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎండిపోయిన వరి పొలం ఎకరానికి రూ.30 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, ఏఐకేఎంఎస్‌ నాయకులు డేగల వెంకటకష్ణ, కొండేటి సంజీవరెడ్డి, దాసరి శీను, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నరసమ్మ, సీతారాం రెడ్డి, లాలు, రాములు, బుజ్జి పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏఐకేఎంఎస్‌ నాయకులు

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్‌



ఇఫ్తార్‌ విందులో పాల్గొన్న ముస్లింలు

తుంగతుర్తి: ఇఫ్తార్‌ విందు మతసామరస్యానికి ప్రతీక అని మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ తీగల గిరిధర్‌ రెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని మజీద్‌ ఏ నూర్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌ విందుకు ఆయన హాజరై మాట్లాడారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కాంగ్రెస్‌ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌ పార్టీదేనన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్‌ దయానందం, డీటీ కంఠమయ్య, డీసీసీబీ డైరెక్టర్‌ గుడిపాటి సైదులు, మార్కెట్‌ కమిటీ వైస్‌ చైర్మన్‌ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్‌ నాయకులు దొంగారి గోవర్ధన్‌, అజయ్‌ కుమార్‌, గంగరాజు, రాంబాబు, కొండరాజు, అనోక్‌, ఉప్పుల శ్రీను, మత గురువు మౌలానా అబ్దుల్‌ ఆహద్‌, ఉస్మాన్‌, అన్వర్‌, అమీర్‌, మీరాసాబ్‌, బాషా, అలీసాబ్‌, జాన్‌, లాలు తదితరులు పాల్గొన్నారు.

ట్యాంక్‌బండ్‌పై సాంబశివుడి విగ్రహం ఏర్పాటు చేయాలి

తిరుమలగిరి (తుంగతుర్తి): బీఆర్‌ఎస్‌ పార్టీ మాజీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సాంబశివుడు వర్ధంతిని బుధవారం తిరుమలగిరిలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివుడు, రాములు చిత్రపటాలకు నివాళులర్పించారు. సాంబశివుడు, రాములన్న అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పరమేష్‌ మాట్లాడుతూ.. సాంబశివుడు జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. ట్యాంక్‌బండ్‌పై సాంబశివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య, కందుకూరి సోమయ్య, తన్నీరు రాంప్రభు, కడెం మల్లయ్య, ఉప్పలయ్య, వెంకన్న, ప్రవీణ్‌, శ్రీను, కిరణ్‌, నాగరాజు, సోమయ్య, యాదగిరి, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.




తిరుమలగిరిలో సాంబశివుడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

బీఈడీ అభ్యర్థులతో భర్తీ చేయాలి

కోదాడరూరల్‌ : స్కూల్‌ అసిస్టెంట్‌ టీచర్‌ పోస్టులను బీఈడీ అభ్యర్థులతోనే భర్తీ చేయాలని బీఈడీ అభ్యర్థుల నియోజకవర్గ అధ్యక్షుడు శివాజీనాయక్‌ కోరారు. ఎస్‌ఏల పదోన్నతులకు వ్యతిరేకంగా బుధవారం పట్టణంలోని బాపూజీ గ్రంథాలయం ఎదుట ధర్నా నిర్వహించి మాట్లాడారు. ఎస్జీటీలకు 70 శాతం మేర పదోన్నతులు కల్పించడంతో స్కూల్‌ అసిస్టెంట్‌ పోస్టులకు పోటీ పడే బీఈడీ అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాలో ఉన్నట్లుగా తెలంగాణలో కూడా 70 శాతం స్కూల్‌ అసిస్టెంట్లను బీఈడీ అభ్యర్థులతో భర్తీ చేయాలని, 30 శాతం పోస్టులకు పదోన్నతులు కల్పించాలని అన్నారు.

గోదావరి జలాలు కొనసాగించాలని వినతి



తహసీల్దార్‌ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు

అర్వపల్లి: గోదావరి జలాలను కొనసాగిస్తూ ఎండిపోతున్న పంటలను కాపాడాలని ఏఐకేఎంఎస్‌ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్‌ కోరారు. ఈ మేరకు సీపీఐ(ఎంఎల్‌) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహసీల్దార్‌ శ్రీనివాసులుతోపాటు వివిధ కార్యాలయాల్లో మండల అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ.50వేల నష్టపరిహారం చెల్లించాలన్నారు. ప్రస్తుతం ఎండిపోని పంటలు చేతికొచ్చే వరకు గోదావరి జలాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్‌, న్యూడెమోక్రసీ సబ్‌డివిజన్‌ నాయకుడు పోలెబోయిన లింగయ్య, గ్రామకార్యదర్శి వడకాల బయ్యన్న, పగిడి సోమయ్య, ధర్మాజీ, కొమరయ్య, నర్సయ్య, సురేష్‌ పాల్గొన్నారు.

నీటి నిల్వ సామర్థ్యం పెంపుపై అవగాహన

తిరుమలగిరి (తుంగతుర్తి): భూగర్భ జలాలు అడుగంటి పోకుండా చెక్‌ డ్యామ్‌లు, ఊట కుంటల ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెంచాలని సాంస్కృతిక సారథి జిల్లా టీమ్‌ లీడర్‌ పాలకుర్తి శ్రీకాంత్‌ కోరారు. బుధవారం తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను కళా రూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కళా బృందం సభ్యులు ఉదయ్‌, సైదులు, నాగరాజు, శంకర్‌, ఉపేందర్‌, వేణు, మంజుల, రాధ, స్రవంతి, శిరీష తదితరులు పాల్గొన్నారు.



తొండ గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సాంస్కృతిక సారథి కళా బృందం

చిరు వ్యాపారులను రోడ్డున పడేయొద్దు

అర్వపల్లి: పట్టణాల్లో కార్పొరేట్‌ సంస్థలకు చెందిన మాల్స్‌ ఏర్పాటుతో గ్రామాల్లో చిరు వ్యాపారుల పరిస్థితి దయనీయంగా మారిందని పూలే, అంబేద్కర్‌ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య అన్నారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ గ్రామాల్లో వ్యాపారం జరగక చిరు వ్యాపారులు రోడ్డున పడుతున్నారని, మాల్స్‌ను నిషేధించి వారిని ఆదుకోవాలని కోరారు.